**అరుణని బహిష్కరించి** వచ్చాను.

నా ఊహాలన్నీ ఆమె చుట్టూ తిరుగుతున్నాయి.

పిచ్చి అరుణ!

నాతో జీవితం నవ నవోన్మేషంగా- వెన్నెలంత హాయిగా ఉంటుందని ఆశపడింది.

ఇంట్లోంచి బైటకి వెళ్ళేముందు నన్ను దగ్గర తీసుకుని తన పెదాలు నా పెదాలతో కలిపి "నేను త్వరలోనే వచ్చేస్తాను. ఊరికే మనసు పాడు చేసుకోకు- నువ్వు నా కోసం బతకాలి. ఎందుకంటే నేను నీ కోసం బతుకుతున్నాను కాబట్టి." అంది. ఆమె కళ్ళలో నీళ్ళు......

అదృశ్యం అప్పట్నుంచి నా కళ్ళముందు కదులుతూనే ఉంది. కదిలినప్పుడల్లా నా గుండె కింద తడి.

మల్లె పందిరిలా ఉన్న నా జీవితపు నీడలో కాస్త చోటిమ్మని తనే అడిగి వచ్చి కూర్చుంది. నాజీవితపు మల్లె తీగ ఎండిపోయింది. పూలు రాలిపోయాయి. గెడ కర్రలతో కట్టిన పందిరి మాత్రం మిగిలిపోయింది. అయినా ఆమె నన్ను వదిలి పారిపోలేదు. మరో నీడ కోసం వెంపర్లాడ లేదు. మరో నందనవనం కోసం ఆరాట పడ లేదు.

అరుణ......

ఆమె కోసం చైతన్య ఎంత వెంపర్లాడాడు? ఎలాగైనా ఆమెను దక్కించుకోవాలని ఎంత ప్రయత్నించాడు? ఎన్ని పన్నాగాలు? ఎన్ని ఉచ్చులు? ఎన్ని కుట్రలు? ఎన్ని అబద్ధాలు?

అప్పటికి పరిస్థితి ఇంత కన్నా ఎంతో బావుంది కొత్తగా వ్యాపారం మొదలెట్టి కుచ్చు టోపీ పెట్టుకున్న పూల రంగడిలా ఉన్నాను......

చైతన్యని కాదని నన్నే చేసుకోడానికి అదే కారణం కాదు. ఎందుకంటే అప్పటికే వాడి పరిస్థితి ఎంతో గొప్పగా ఉంది...ఎన్నోరెట్లు బావుంది. నేను కొత్త స్కూటర్ మీద ఎంగిడి గూడెం రాజాగారి తమ్ముడిలా తిరుగుతుంటేవాడు నాలుగు రకాల కొత్త కార్లలో మైసూరు మహారాజాగారి పెద్దకొడుకులా తిరుగుతుండే వాడు. ఆస్థిలో, డబ్బులో, అంతస్థులో నేను వాడికి పోలికేకాదు-

అయినా అరుణ నన్నే ప్రేమించింది. నన్నే చేసుకుంది.

అందుకే చైతన్యకి నా మీద కోపం- వాడికి కంపకింపు.

బహిష్కరించిన అరుణ ఇంకా నా కళ్ళముందు కదుల్తూనే ఉంది. చైతన్య ఇంట్లోకి వచ్చాడు-

నాకు అరచేతుల్లో గుండు సూదులు గుచ్చుకుంటున్నట్టుగా ఉంది ఇప్పుడే కాదు- వాడెప్పుడొచ్చినా అంతే


ప్రతి మాటలో, కదలికలో అయిశ్వర్య వంతుడి నన్న అహంకారం గర్వం.

ముఖ్యంగా వ్యాపారంలో నేను దెబ్బతిని-శూన్యంగా కనిపిస్తున్న భవిష్యత్తుని తల్చుకుని భయపడి, బాధ పడే రోజులొచ్చినప్పట్నుంచే వాడి పొడ అసలు కిట్టడం లేదు. అదేం చిత్రమో-నా పరిస్థితి అధ్వాన్నం అయినప్పట్నుంచే వాడి రాకపోకలు ఎక్కువయ్యాయి

ఈ ఇల్లు వాడి స్వంత మైనట్టుగా వస్తాడు. అరుణ వాడి మనిషైనంత చనువుగా ప్రవర్తిస్తాడు అలాగని నాకు

# గ్యాస్... గ్యాస్

**– వీరభద్రరావు పమ్మి**



అరుణ మీద అపనమ్మక లేదు. నిప్పు కేనా చెదలపడు తుందేమోకాని...

ఆమె అరుణ...నా అరుణ...

చైతన్య వచ్చిన పుడల్లా–తను ఏ కాంట్రాక్టు సంపాదించినదీ, అందులో ఎన్ని లక్షలు మిగుల్తుందో– ఏకారు అమ్మి ఏ కారు కొన్నాడో...ఏవి ఛేవిటో చెప్తాడు. ఇవన్నీ అరుణ వినేటట్టుగా చెప్తాడు.

ఆమెముందు తన గొప్పచాటు కోడానికో–నన్ను ఆమెముందు హీన పరచడానికో నా కే అర్థం కాదు.

వాడు వెళ్ళిపోయాక "ఈ బోరుగాడు మనింటికి రాకుండా చెయ్యలేవా?" అంటుంది అరుణ

చెయ్యలేను ..

ఎందు కంటే వాడికి నేను డబ్బు ఇవ్వాలి. ఒకటి, రెండుకాదు...పదివేలు ఇవ్వాల...

"రావద్దు" అని ఖచ్చితంగా చెప్పడానికి వాడెప్పుడూ అరుణతో అసభ్యంగా ప్రవర్తించలేదు. కాని వాడి చూపులు తనకసహ్యం అంటుంది– అరుణ.

అసలు నాకు అంత డబ్బు అప్పు ఇవ్వడంలో–అందులోనూ నేను వ్యాపారంలో ఓ పక్క మునిగి పోతున్నానని తెలిసీ–ఏదైనా ఆంతర్యం ఉందేమో నని నా కను మానం.

వాడి రాక నాకు యిష్టంగా లదు. కాని వాడికి ఆవిషయం చెప్పలేను

లోపలికి వచ్చి వెనకాల జేబులోంచి

విస్కీ బాటిల్ తీశాడు. "నీతో కలిసి తాగి చాలా కాలమైంది. అందుకే వచ్చాను." అన్నాడు.

'నాకు తాగాలనిలేదు. నువ్వు ఒకటివెయ్యి పూతయూ!' అన్నాను.

"అరె కొద్దిగా—నీకోసం అంత దూరం నుంచి వస్తే కాదంటావా?" అని లోపలికి వెళ్ళి తానే రెండు గ్లాసులు తెచ్చాడు. "సోడా ఉందా?" అనడిగాడు.

లేదన్నట్టుగా తలాడించాను.

"అ-అవును.అన్నట్టు ఫ్రిజ్ అమ్మేసావు కదూ!"

వాడెందుకు ఆ మాటన్నాడో నాకు అర్థమైంది.

లోపలికెళ్ళి తనే జగ్‌లో నుంచి నీళ్ళు తెచ్చాడు.

రెండు గ్లాసుల్లో విస్కీ పోసి మంచి నీళ్ళు కలిపాడు.

నేను వద్దంటుంటే వినకుండా బలవంతంగా నాచేతిలో గ్లాసు పెట్టాడు.

వాడు ఎలాగూ వదలడని నాకు తెలుసు...,సిప్ చేసాను.

మళ్ళీ అరుణ నా మనసులో మెదిలింది. ఓవారం రోజులు తల్లిగారింట్లో వస్తానని చెప్పి వెళ్ళింది. వ్యాపారంలో నా పరిస్థితి తారుమారయ్యాక ఆమె తల్లి గారింటికి వెళ్ళడం ఇదే మొదటి సారి...

ఆమె ఇక్కడ కన్నా ఆనందంగా, సుఖంగా ఉంటుందని నాకు అనిపిస్తోంది.

గ్లాసు నోటి దగ్గర పెట్టుకుని మళ్ళీ తాగాను. విస్కీ బాగా స్ట్రాంగ్‌గా ఉంది. గొంతు మండింది. నోటికి వాసన కూడా అదోలా ఉంది.

మరో రెండుపెక్కల్లో గ్లాసు ఖాళీ చేసాను.

చైతన్య మళ్ళీ గ్లాసులో విస్కీ పోస్తున్నాడు. నాకు తాగాలనిలేదు. పైగా ఏదో వాసన, అదోరకమైన ఫీలింగ్...ఆ సమయంలో అరుణ ఊళ్ళో లేదని తెల్సి వాడు వచ్చి నా చేత బలవంతంగా విస్కీ తాగిస్తున్నాడు.

నాకేదో అనుమానంగా ఉంది.

అంతకు మించి భయంగా ఉంది.

విస్కీలో నీళ్ళు కలిపి నా చేతికి అందించాడు.

సిప్ చేసి సిగరెట్ ముట్టించాను.

"నాకు పది లక్షల రూపాయల కాంట్రాక్టు వచ్చింది."

"మంచిదే కదా!"

"ఇంత పెద్ద కాంట్రాక్టు ఇంతక ముందు రాలేదు.కనీసం ఆరు మిగ ట్టుంది."

నేనేమీ మాట్లాడ లేదు.

నా కసలు మాట్లాడాలని పించలేదు.

"నువ్వు వ్యాపారానికి పనికిరావు. విషయం నువ్ ముందుగా తెల్సుకుం బావుండేది."

వాడు నన్ను మానసికంగా హింసించాలని చూస్తున్నాడు.

అరుణ నా భార్య అని వాడి ఏడుపు

"నువ్వు అన్ని విధాలా పతనమైపోయావు. ఊళ్ళోందా అప్పులు. ఆ విషయం ఊరంతా తెలుసు. అరుణ తెలుసు"

వాడు గోడ మీదున్న ఫోటో కేసి చుస్తున్నాడు చీకటంత నల్లటిజుట్టు-వెన్నెలంత తెల్లటి నవ్వు, ముట్టుకుంటే కాల్లెయేమో అన్నట్టుగా ఉన్న గులాబీ రం





పెదాలు. .

వాడు తదేకంగా ఫోటో కేసి చూస్తు న్నాడు

"ఆఖరికి అరుణకూడా నన్ను వదిలేసి వెళ్ళిపోయింది

వాడు ఏటు ఆలోచిస్తున్నాడో, ఏటు మాట్లాడుతున్నాడో నాకు అర్థం కావడం లేదు

నిజమే—అరుణ నేను పోట్లాడుకున్న రోజులున్నాయి మా మధ్య కలతలు, కన్నీళ్ళు వచ్చిన రోజులు ఉన్నాయి. అంత మాత్రం చేత.

అరుణ నన్ను వదిలేసి శాశ్వతంగా పుట్టింటికి వెళ్ళిపోయిందని చైతన్య అనుకుంటున్నాడు

అది నిజం కాదు—ఆమె మళ్ళీ వస్తుంది.

ఆ విషయం వాడికి చెప్పాలి చెప్పా లని మెదడులో ఆలోచన ఉంది మెదడు ఇచ్చే ఆజ్ఞల్ని నోరు సరిగా రిసీవ్ చేసు కోవడం లేదు. చేసుకున్నా అమలు పర్చ డం లేదు.

ఇదేమిటి? ఈ విస్కీ నా మీద ఇంత మోసంగా పని చేస్తోంది

కొంప తీసి ..

"ఓపక్క అప్పులు - మరో పక్క చెదరిపోయిన సంసారం ఈ పరిస్థితుల్లో నీకు ఒక్కటే మార్గం .. "

నేను మౌనంగా వాడి కేసి చూస్తు న్నాను

"ఆత్మహత్య చేసుకోడ మొక్కటే సరైన మార్గం "

" ఏం మాట్లాడు తున్నావ్రా - నీకే మన్నా పిచ్చెక్కిందా ?"

బలవంతంగా మాటలు పెకలించి గట్టి గానే అన్నాను.

రేపు జరగాల్సింది జరుగుతుంది నీ నోర్ను కొంచెం సేపు కదల్చవు - నువ్వు లేని లేవు మరో పది నిమిషాల్లో నువ్వు స్పృహ తప్పుతావు "

గ్లాసు టేబుల్ మీంచి చేతులోకి తీసుకో బోయాను చైతన్య మెరుపులా గ్లాసుతీసే సుకున్నాడే

నాకు అర్థం అయ్యింది వాడికి పిచ్చె క్కింది అరుణని స్వంతం చేసికోవా లనే పిచ్చి—అరుణని పొందాలనే పిచ్చి

"విస్కీలో విషం కలిపావనుకుంటు న్నావా? నేను అంత పిచి వెధవను కాను.

నేను కలిపిన మందు నిన్ను కదలకుండా చేస్తుంది. అంతే కాదు - మరో రెండు గంటల తర్వాత నువ్వు శ్వాస లోపలికి తీసుకున్నావన్న సాక్ష్యం కూడా శరీరంలో మిగల్చదు."

నాకు అంతా గజిబిజిగా ఉంది.

"కొంత కాలం క్రితం మనిద్దరం కలిసి ఓ సినిమా చూశాం గుర్తుందా - అందులో చంపదల్చుకున్న వ్యక్తిని కద లకుండా చేసేందుకు విస్కీలో మందు కలుపుతాడు. వాడు మత్తులోనికి జారి పోయాక ఇంటికున్న తలుపులన్నీ మూసేసి గ్యాస్ సిలిండర్ ఓపెన్ చేసి వెళ్ళిపోతాడు. ఆ సినిమా అప్పట్నుంచి నా మనస్సులో కదలుతూనే ఉంది. ఇన్నాళ్టికి నాకు సరైన సమయం దొరికింది."

నేను శూన్యంలోనికి చూస్తున్నాను!

నేనుకాపురం ఉంటున్న ఫ్లాటు చిన్నది అది ఆరు అంతస్తుల మూలగా ఉంది. కొద్ది సేపట్లో నేను స్పృహ కోల్పోతాను. తీర్చలేని అప్పులు. అరుణ దక్కని వేదన.

తలుపులన్నీ వేసేసి గ్యాస్ సిలిండర్ ఓపెన్ చేసేసివాడు వెళ్ళి పోతాడు. స్పృహలోలేని నేను గ్యాస్ పీలుస్తాను... ముక్కుల్లో గ్యాస్. ఊపిరితిత్తుల నిండా గ్యాస్...ఊపిరాడదు - ఆక్సిజన్ దొర కదు.

మర్నాడు పేపర్లో ఫలానా వ్యక్తి నిర్లక్ష్యంగా గ్యాస్ వదిలేసి విస్కీ మత్తులో ఊపిరిరాడక చని పోయాడు' అని వస్తుంది

వాడి పన్నాగం నాకు పూర్తిగా అర్థ మైంది

ఇది హత్యాకాదు ఆత్మహత్యా కాదు కేవలం నిర్లక్ష్యంవల్ల జరిగిన మరణం - ఆ విషయం అందరు నమ్ముతారు."

చైతన్య ఆనందంగా ఉన్నాడు హుషారుగా ఉన్నాడు.

మరో విజయం సాధించిన సంతోషంతో పెదాలు తడుపుకున్నాడు - అరుణ ఫోటో కేసి చూస్తున్నాడు.

"కొంప తీసి ఈ కేసులో అరుణని ఇరికించవుగా!" అతి కష్టం మీద బల వంతంగా అన్నాను.

"నేనంత పిచ్చి వెధవని కాను - అరుణ జైల్లో ఉంటే నాకేం ఉపయోగం? నా చేతుల మధ్య ఉండాలిగాని..." వాడు నవ్వుతున్నాడు.

"అరుణ అలాంటిది కాదు."

"పిచ్చివాడా! పరిస్థితులు మనిషిని మారుస్తాయి... రేపటికి నువ్వుండవు. అరుణ మొదట్లో బాధ పడుతుంది. నాని రానురాను... నా ఆదరణకి, అభిమానా నికి లొంగి పోతుంది. అప్పుడు వాళ్ళ ఆమెను పీడుతాను. కాబట్టి ఎక్కడా వెంట పడదారు. ఏ దిక్కుతోచక పెళ్ళిచేసు కుని పోతుంది.

ఆ సమయంలో నేను ఆమెను ఆదు కుంటాను, ఆమెకోసం...కేవలం ఆమె కోసం నీ అప్పులన్నీ తీరుస్తాను. ఆమె నా స్వంతమైపోతుంది."

చైతన్య పకపక నవ్వుతున్నాడు.

నాకులేచి వాణ్ణికాలితో బలంగా తన్నా లని ఉంది కాని లేవలేను ఒక్క కండ రమూ కదలటం లేదు

గట్టిగా అరవాలని ఉంది

గొంతు పెగలటం లేదు విస్కీలో వాడు కలిపిన మందు నామీద ఘోరంగా పనిచేస్తోంది

"చూశావా! నువ్వు అప్పుల పాలైపో

పడం నా కెంత లాభమో?"

చైతన్య మళ్ళీ నవ్వాడు.

నేను వాడికి దొరికిపోయాను. దారుణంగా దొరికిపోయాను. ఆరో అంతస్తులో ఓ మూలఫ్లాట్‌లో ఇంత అర్థరాత్రి నన్నెవరూ రక్షించలేరు. నేను హెల్ప్‌లెస్‌గా చచ్చిపోతున్నాను...

నేను చూస్తుండగానే ఇంటి కిటికీలన్నీ మూసేశాడే. వెంటిలేటర్‌కి షట్టర్ బిగించాడు. వంటింట్లోకి వెళ్ళి గ్యాస్ ఆన్ చేసివచ్చాడు

చివరగా నాకేసి ఓ విషపుచూపు చూసి మెయిన్ తలుపు గట్టిగా మూసేసి బైట బోల్టు పెయ్యకుండా వెళ్ళి పోయాడు.

నాకు ఒళ్ళంతా చెమటలు పట్టేసాయి.

తెల్లారేసరికి నేనుండను. నీ చావు నీకు ముందే తెలియడానికి మించిన ఘోరం మరొకటి లేదు.

నేను అరుణ ఫొటోకేసి చూశాను.

వెర్రిపిల్ల...


మూడేళ్ళ సంసార జీవితంలో ఆమె కష్టాలే ఎక్కువగా అనుభవించింది. నా చావుతో ఆమె సుఖపడుతుందా?

చైతన్య నా అప్పులన్నీ తీర్చి-ఆమెకు సాయం చేసి ఆమెను లొంగ దీసుకుంటాడు. పరిస్థితులు- మనిషిని తల ఒగ్గేట్ట చేస్తాయి. అరుణకూడా పరిస్థితులకు తల ఒగ్గుతుంది.

కాని....కాని

చైతన్యం శాడిస్టు - పైగా అరుణ పూర్వం తనని కాదని నన్ను చేసుకున్నదన్న కోపం కూడా ఉంది.

వాడు ఆమెను సుఖపెట్టడు. సుఖపడనివ్వను.




ఆమెను హింసిస్తాడు.

పాపం అరుణ...

నన్ను ప్రేమించి నందుకు-నన్ను కట్టుకున్నందుకు కష్టాలు పడింది కష్టాలు పడబోతోంది.

ఫోటోలో అరుణ నాకు రెండు అరుణల్లా నాలుగు అరుణల్లా, ఎనిమిది అరుణల్లా కనిపిస్తోంది

నాకు మత్తు వచ్చేస్తోంది. నాకు స్పృహ తప్పుతోంది

గుడ్‌బై అరుణ! గుడ్‌బై!

నాకు ఏమీ తెలియడం లేదు.......

ఆ కంగారులో, ఆ భయంలో, ఆ సమయంలో నాకు గుర్తురాలేదు, చైతన్యకే తెలియని ఒక విషయం ఉంది. అప్పులు పాలైపోయిన నేను గ్యాస్ అయిపోయి పదిహేను రోజులైనా డబ్బు లేక సిలిండర్ బుక్ చేయలేదు.

పదిహేను రోజులుగా అరుణ కిరసనాయిల్ మీదే వంట చేస్తోంది.